కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు

బాలెంల కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 9: కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు రైతులకు సూచించారు. మండల పరిధిలోని పిల్లలమర్రి, రాజానాయక్‌తండా, బాలెంలలోని కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టెంట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, గోనె సంచులు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని, తేమ శాతం 17 రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, వాటికి ఉప కేంద్రాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ గోపి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంకటమ్మ, నాగరాజు, బాలాజి, దేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎంఈఓ

బడిబాటను ప్రారంభిస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్

కోదాడ రూరల్, ఏప్రిల్ 9: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి ఎండీ.సలీంషరీఫ్ అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని నయానగర్‌లో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో ఉచిత విద్యతో పాటు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇన్‌చార్జి హెచ్ఎం డి.మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 9: సూర్యాపేట వన్ టౌన్‌లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్ 1 ఏఈ ఆర్.సురేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మంజీరా వాటర్ ప్లాంట్, జాకీర్ హుస్సేన్‌నగర్, శ్రీనగర్ కాలని, మాంగళ్య షాపింగ్‌మాల్ వెనుక ప్రాంతం, బ్రాహ్మణ కల్యాణ మండపం, రాజధాని టీ స్టాల్, మెట్రో హాస్పిటల్, విజయకాలనీ తదితర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 9: ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్న ఓయూ విద్యార్థి నాయకుడు దివంగత జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై పీడీఎస్‌యూ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మందడి శ్రీధర్, మహేశ్, పవన్, నవీన్, వినయ్, సాయికిరణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 9: కోదాడ పట్టణ పరిధిలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు మండల విద్యాధికారి ఎండీ. సలీంషరీఫ్ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకమ్మ, ఉపాధ్యాయులు పద్మకుమారి, శ్రీనివాస్, పద్మావతి, గణపంబ, సంతోషికుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

లక్ష్మమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మఠంపల్లి, ఏప్రిల్ 9: మండలంలోని యాతవాకిళ్ల గ్రామానికి చెందిన బీసీ సంఘం మండల నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు యల్లావుల నాగయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ ఇటీవల మరణించారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు లక్ష్మమ్మ చిత్రపటానికి బుధవారం పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యల్లావుల మట్టయ్య, యల్లావుల గురవయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ మండల అధ్యక్షుడు కోలాహలం కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, సీపీఎం హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు పల్లా వెంకటరెడ్డి, వట్టె సైదులు, పఠాన్ హఫీజ్‌ఖాన్, సాముల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
Wanted Asst.Prof of CSE, ECE, EEE, MBA, Math, English, Mechanical. Experienced AO, Scholarship incharge, Lady Hostel Warden, Supervisor, Cooks, Watchman, Telecallers. MLG.
Cell :9848207323, 9866349247

పేరు మార్పు
బొబ్బల జైపాల్ రెడ్డి, S/o. మల్లారెడ్డి, R/o. H.No.1-12, జగత్‌పల్లి గ్రామం, భూదాన్ పోచంపల్లి మం., యాదాద్రి భువనగిరి జిల్లా. నేను నా పేరులో BOBBALA JAYAPAL REDDY ఉండగా దానిని నేను ఇప్పుడు BOBBALA JAIPAL REDDYగా మార్పు చేయడమైనది అని గమనించగలరు.

ఇండియన్ పాస్‌పోర్ట్ పోయినది
కాకునూరి వెంకట రెడ్డి, S/o. నాగిరెడ్డి, నాకు సంబంధించిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. L3174637 గలది చింతలపాలెం నుండి మేళ్ళచెర్వు గ్రామానికి నా బైక్‌పై వెళ్ళుతుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Cell: 9949247738

ID కార్డ్ పోయినది
సిహెచ్. వెంకన్న, తండ్రి: మల్లయ్య, R/o 3-7-88, రాజీవ్‌నగర్, సూర్యపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. ID No. 26545, RTC కండక్టర్ అను పేరు గల ఐ.డి. కార్డ్, నల్లగొండ నుండి సూర్యపేటకు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పోయినది. దొరికినవారు సంప్రదించగలరు.
Cell: 7382835513

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుమళ్ల : 9182777638

650 పడకల భవనం పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- సూర్యాపేట జనరల్ ఆసుపత్రి పరిశీలన

భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ఏప్రిల్ 9: సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న 650 పడకల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి బుధవారం నూతన భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాన్ని త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. భవన నిర్మాణ ప్రణాళికను పరిశీలించి ఏ అంతస్తులో ఏ డిపార్ట్‌మెంట్ వస్తుందో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ నూతన భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అత్యాధునిక పరికరాలతో వైద్య పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, టీఎస్ఎండీసీ సీఈ దేవేందర్, ఈఈ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అన్నదాతకు నష్టం

హుజూర్‌నగర్‌లో ధాన్యం రాశిపై కప్పిన పట్టాలోని వరద నీటిని తొలగిస్తున్న రైతు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 9: హుజూర్‌నగర్ మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం అన్నదాతకు నష్టాన్ని మిగిల్చింది. రైతులు ధాన్యాన్ని కల్లాల్లో ఉంచి పట్టాలు కప్పినా ప్రయోజనం లేకుండా పోయింది. భారీ వర్షం, గాలి దుమారం కారణంగా పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దగా మారింది. వరదలో ధాన్యం కొట్టుకుపోయింది. కాగా, సుమారు 300 ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది.

'ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

మోతె: ఎంపీడీఓ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

మోతె, ఏప్రిల్ 9: ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆంజనేయులుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ గత జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

కోదాడ రూరల్: పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీఓ రామచందర్‌రావుకు వినతిపత్రం అందించారు.వేతనాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి

నేరేడుచర్ల, ఏప్రిల్ 9: ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి 12 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని నేరేడుచర్ల ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో తాసీల్దార్ సురగి సైదులుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేమునూరి పావని, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, కట్ట కిష్టమ్మ, సిరికొండ శ్యామల, సట్టు నాగేంద్ర, నాగమణి, సావిత్రమ్మ, సుజాత, లచ్చమ్మ, సుమలత పాల్గొన్నారు.

ముద్ర యోజన ఉత్సవాల్లో హుజూర్‌నగర్ మహిళ

హుజూర్‌నగర్, ఏప్రిల్ 9: ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం ప్రారంభమై పదేండ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7న ఢిల్లీలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కలువల సృజన పాల్గొన్నారు. సృజన లీడ్ బ్యాంక్‌లో ముద్ర లోన్ పొంది శారీ సెంటర్ ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి సాధించారు. దీంతో ఆమె ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి

- సీపీఎం, సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన

సూర్యాపేటలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్‌లో..

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా సీపీఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాఘవ ప్లాజా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద గ్యాస్‌బండలతో బుధవారం నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ధరల పెంపుతో పేదలపై పెనుభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అనంతుల మల్లీశ్వరి, కొప్పోజు సూర్యనారాయణ, దొడ్డ వెంకటయ్య, చామల అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: గ్యాస్ ధరల పెంపుపై మండలంలోని గోపాలపురంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆ పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టిపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: ధరల పెంపుపై స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి మాళోతు బాలు నాయక్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై సీపీఐ ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలిపారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి పాల్గొన్నారు

కోదాడ రూరల్: సీపీఐ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

మునగాల: మండల కేంద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డు సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నాయకుడు దేవరం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతనకల్: సీపీఎం మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కట్టెల పొయ్యితో వంట చేసి నిరసన తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: సీపీఐ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం డిప్యూటీ తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న సీపీఎం నాయకులు

కోదాడలో సీపీఐ ఆధ్వర్యంలో..

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పాలకవీడు: శూన్యపాడులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తాసీల్దార్ కమలాకర్

పాలకవీడు, ఏప్రిల్ 9: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్ష్మి అన్నారు. మండలంలోని శూన్యపాడులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు.

పెన్‌పహాడ్: మండలంలోని అనంతారం, నారాయణగూడెం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట ఏసీఓ పద్మ, తాసీల్దార్ లాలునాయక్ ప్రారంభించారు.

గరిడేపల్లి: గడ్డిపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ గంటా సుధాకర్‌రెడ్డితో కలిసి తాసీల్దార్ బండ కవిత ప్రారంభించారు.

అనంతగిరి: మండలంలోని వాయిలసింగారంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

తుంగతుర్తి: మండలంలోని అన్నారం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ప్రారంభించారు.

నూతనకల్: మండల కేంద్రంతో పాటు యడవెల్లి, ఎర్రపహాడ్, దిర్శనపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి ప్రారంభించారు.

అర్వపల్లి: మండలంలోని జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్‌లో కొనుగోలు కేంద్రాలను తిరుమలగిరి మార్కెట్ చైర్‌పర్సన్ చామంతి ప్రారంభించారు.

నాగారం: మండలంలోని ఈటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ ప్రారంభించారు.

'అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు'

మునగాల, ఏప్రిల్ 9: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారిణి శిరీష హెచ్చరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి లబ్ధిదారులకు తగిన సూచలను చేయాలని పేర్కొన్నారు. నర్సరీల్లో మొక్కలు సురక్షితంగా ఉండేందుకు నీటి కొరత లేకుండా చూడాలని, ఎండల నుంచి మొక్కలను కాపాడానికి గ్రీన్‌నెట్ ఉపయోగించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్, ఏపీఓ శైలజ, ఈసీ కల్యాణ్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్సీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ నరసింహ

కోదాడ రూరల్, ఏప్రిల్ 9: గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సీ నరసింహ హెచ్చరించారు. బుధవారం రాత్రి కోదాడ పట్టణ పరిధి కోమరబండలో నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. బెట్టింగ్‌లకు పాల్పడవద్దని, సెల్‌ఫోన్‌లో వచ్చే ఆకర్షణీయమైన సందేశాలకు, ప్రకటనలకు స్పందించ వద్దని తెలిపారు. అపరిచితులకు వ్యక్తిగత సమాచారాన్ని అందించవద్దని చెప్పారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎం.శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజితారెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గరిడేపల్లి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీఎల్‌పీఓ

రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ నారాయణరెడ్డి

గరిడేపల్లి, ఏప్రిల్ 9: గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డీఎల్‌పీఓ నారాయణరెడ్డి బుధవారం సందర్శించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రంథాలయం సమీపంలో సర్వే నంబర్ 716 లోని వివాదాస్పద భూమిని పరిశీలించారు. అదేవిధంగా పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీని పరిశీలించి వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ వీరయ్య, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, సైదా, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, రావుల వెంకన్న, నర్సిరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో మూడేండ్ల జైలు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 9: హత్యాయత్నం కేసులో దోషికి మూడేండ్ల జైలు శిక్ష విధిస్తూ హుజూర్‌నగర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. చింతలపాలెం మండలం తమ్మవరానికి చెందిన ఆమెర సైదులు, లక్ష్మి దంపతుల కుమార్తె లావణ్యను గరిడేపల్లి మండలం గానుగబండకు చెందిన చిల్లా నరసింహారావుకు ఇచ్చి వివాహం చేశారు. వారికి నవ్యశ్రీ అనే పాప జన్మించింది. లావణ్య తన తల్లిదండ్రులను చూడడానికి కూతురితో కలిసి తమ్మవరం వెళ్లగా.. నరసింహారావు వారిద్దరిని ఇంటికి తీసుకెళ్లడానికి 2018 జనవరి 2న తమ్మవరానికి వెళ్లాడు. అక్కడ కూతురికి భార్య పాలు తాగిస్తుండడం చూసి తాను పాలు తాగిస్తానని చెప్పి భార్యను అక్కడి నుంచి పంపించాడు. ఈ క్రమంలోనే తన వెంట తెచ్చుకున్న విషాన్ని పాలలో కలిపి పాపకు తాగించాడు. గమనించిన స్థానికులు భార్యకు, అత్తకు చెప్పడంతో అప్పటికే అస్వస్థతకు గురైన పాపను ఆసుపత్రికి తరలించారు. కాగా, ఒంటరిగా ఉన్న అత్త లక్ష్మిపై నరసింహారావు బ్లేడుతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ మేరకు ఆమెర సైదులు ఫిర్యాదు మేరకు అప్పటి చింతలపాలెం ఎస్ఐ పరమేశ్ కేసు నమోదు చేసి నరసింహారావును రిమాండ్‌కు తరలించారు. హత్నాయత్నం, పాలలో విషం కలపడంపై న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. బుధవారం సాక్షులను విచారించిన న్యాయమూర్తి జిట్టా శ్యాంకుమార్ దోషి నరసింహారావుకు మూడేండ్ల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేల జరిమానా విధించారు.

పంచాయతీ కార్యదర్శిపై ఎంపీడీఓకు ఫిర్యాదు

మఠంపల్లి, ఏప్రిల్ 9: మండలంలోని పాత దొనబండ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శిపై తండా ప్రజలు ఎంపీడీఓ జగదీశ్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. తండాలోని నీటి సమస్యతో గ్రామ సమస్యలపై అడిగితే కార్యదర్శి ఇష్టారీతిన మాట్లాడుతున్నారని, సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

బేతవోలు కార్యదర్శిపై..

చిలుకూరు: మండలంలోని బేతవోలు గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన వట్టికూటి నాగయ్య ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ నరసింహారావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని పలు ఇండ్లకు ఓనర్‌షిప్ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి రూ.7 లక్షలు వసూలు చేశారని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4 లక్షలు అక్రమంగా డ్రా చేశారని ఆరోపించారు. మాజీ ఎంపీటీసీ నెమ్మాది సైదాబాబు తదితరులు పాల్గొన్నారు.

'నిరుపేదలను ఆదుకోవడమే సదాచార్ ట్రస్ట్ లక్ష్యం'

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 9: ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్ట్ పనిచేస్తుందని ఆ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ అన్నారు. తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువతి పోల్దాసు రేణుకవైష్ణవి వివాహం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ట్రస్ట్ కార్యాలయంలో పుస్తె, మెట్టలతో పాటు నూతన వస్త్రాలను అందజేసి మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన వారు వధువు పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డుతో సంప్రదిస్తే పుస్తె, మెట్టెలు అందజేస్తామని తెలిపారు. ఈగా విజయలక్ష్మి, మిర్యాల శివకుమార్, కవిత, పుష్ప, పద్మ, టి.కల్యాణి,మణికుమార్ మహేశ్ పాల్గొన్నారు.

పెద్దగట్టులో తలనీలాల సేకరణకు వేలం

చివ్వెంల, ఏప్రిల్ 9: పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయం వద్ద తలనీలాల సేకరణకు గానూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో బుధవారం వేలం నిర్వహించారు. పెద్దగట్టు ఆలయ చైర్మన్ పోలెబోయిన నర్సయ్యయాదవ్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ నల్లగొండ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సుమతి వేలం పాటను ప్రారంభించారు. ఆరుగురు పోటీపడగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రూ.9.15 లక్షలకు హక్కును దక్కించుకున్నారు. ఈ నెల 10 నుంచి 2027లో నిర్వహించే జాతర దిష్టి పూజా కార్యక్రమానికి ఒక్క రోజు ముందు వరకు తలనీలాలు సేకరించుకునే హక్కును పొందారు. కార్యక్రమంలో ఈఓ కుశలయ్య, జూనియ